# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గ౦॥

విద్యార్థి పేరు : ...................... విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................ తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. "మేలిమి ముత్యాలు పాఠంలోని 10వ సీస పద్యం తల్లి గర్భము నుండి ..................................... దురితదూర!" చదివి వినిపించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.**

1. ఈ పద్యం దేని గురించి తెలుపుతున్నది.?
2. సంపద యొక్క గుణమేమి?
3. పిసినారి గుణం ఎలా ఉంటుంది?
4. ఈ పద్యం ద్వారా మీరు గ్రహించిన మంచి లక్షణాలు ఏవి?
5. మీరు సంపాదించిన ధనాన్ని ఏఏ మంచి కార్యక్రమాలకు వినియోగిస్తావు?

**II. క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి రాయండి.**

1. ఈ క్రింది మాటల క్రమాన్ని సరిచేస్తే గేయంలోని పాదాలు అవుతాయి. సరిచేసి రాయండి. భావం చెప్పండి.

దీప్తి దేశ చెందగ గర్వము

చరితము దేశ తేజరిల్లగా

ధీరదేశ పురుషుల మరిసిన

తమ్ముడా! పాడర తెలసి

.............................................................................................

.............................................................................................

.............................................................................................

.............................................................................................

2. క్రింది వాక్యాలు చదివి, తప్పొప్పులను గుర్తించండి. సరిచేసి రాయండి.

ధర్మరాజుకు పటాభిషేకం జరిపించారు. అంపశయ మిద ఉన భీషపితామహుడు పాండవులకు సర ధర విషయాలు బోధించి ఉతరాయణ పుణ్యకాలం ప్రవేశించగనే యోగ మారాన దివలోకాలు చేరాడు.

3. క్రింది పేరా చదవండి. ఏవేని 3 ప్రశ్నలు తయారు చేయండి.

"ప్రకృతి రహస్యాలను అన్వేషించడానికి మనిషికి ఉన్న మూలసాధనాలు జ్ఞానేంద్రియాలు. ఇవి మనిషికి అనుభవాన్ని కల్గిస్తాయి. ఈ అనుభవాలలోని సామ్యాన్ని కనిపెట్టి, బుద్ధి కొన్ని సత్యాలను ప్రతిపాదిస్తుంది. ఉదా: నిప్పు తాకితే కాలుతుంది. నీరు ఎల్లప్పుడు పల్లానికే ప్రవహిస్తుంది. తగిన ఉష్ణస్థితి ఉంటే అనేక పదార్థాలు కరుగుతాయి. చలికి నెయ్యి, నూనె పేరుకుంటాయి. ఇలాంటివి తెలుసుకునే శక్తి అన్ని ప్రాణులకు కొద్దో గొప్పో ఉంటుంది.

## III. క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయండి.

**అ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. "భరతఖండం" భాగ్యప్రేమ అనటానికి గల కారణాలు తెల్పండి.
2. అతిథులు అంటే ఎవరు? అతిథి మర్యాద అంటే ఏమిటి?
3. "ధనికుడైన పిసినారిని సముద్రంతో, దానగుణమున్న పేదవాడిని మంచినీటి మడుగుతోనూ" పోల్చడాన్ని గురించి మీ అభిప్రాయం తెల్పండి.
4. శిల్పి రాళ్ళలో ఏఏ రూపాలను చూసి ఉంటాడు?
5. ఏదైనా ఇతర ప్రాంతాలకు వెళ్ళినపుడు అక్కడి భాషను నేర్చుకోవడం అవసరమా? ఎందువల్ల?

**ఆ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

1. సక్తుప్రస్థుడు తన ఇంటికి వచ్చిన అతిథికి ఎలాంటి మర్యాదలు చేసాడో మీ సొంత మాటల్లో రాయండి.
2. మీ ఊరి ప్రకృతి అందాలను వివరిస్తూ వ్యాసం రాయండి.
3. మేలిమి ముత్యాలు పాఠ్యాంశంలోని పద్యాల ద్వారా మీరు గ్రహించిన మంచి విషయాలు రాయండి.

## IV. ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**అ. క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు తెలిపి తిరిగి వాక్యాలు రాయండి.**

1. నేడు పుత్తడి ధర బాగా పెరిగింది
2. శాస్త్ర దృష్టి మానవుడి కృషికి మార్గం చూపిస్తుంది
3. ఆ సంగతి నాకు తెలియదు.

ఆ. క్రింది పట్టికలోని ప్రకృతి - వికృతులను అర్థవంతంగా జతపరచండి.

| | |
|---|---|
| అ. పుస్తకం | 1. భువి |
| ఆ. భూమి | 2. గారవం |
| ఇ. గౌరవం | 3. పొత్తం |

**ఇ. క్రింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను వ్యతిరేక అర్థంలో మార్చి రాయండి.**

1. సజ్జనులతో స్నేహం చేయాలి.

   .........................................................................

2. చెడు పనుల వల్ల అపకీర్తి వస్తుంది

   .........................................................................

3. ఈ నది చాలా వేగంగా ప్రవహిస్తుంది

   .........................................................................

## V. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానిని గూర్చి రాయండి, చెప్పండి

1. మనదేశం లాగే మనం పుట్టిన ఊరు కన్న తల్లి వంటిది. మీ ఊరిని గురించి పొగుడుతూ ఒక గేయం రాయండి.
2. "అతిథి దేవోభవ" అనే శీర్షికతో చిన్న కథ రాయండి.
3. మీకు నచ్చిన చిత్రం గీసి దానిని గూర్చి రాయండి.

## VI. క్రింది వానిలో ఏదేని ఒక దానికి సమాధానం రాయండి.

1. ప్రకృతిలో రంగు రంగుల సీతాకొక చిలుకలు, పచ్చని చెట్లు మొదలయిన వాటిని చూస్తే ఆనందం కలుగుతుంది. అట్లే ప్రకృతిలో ఇంకా వేటి వల్ల మనకు ఆనందం కలుగుతుంది.?
2. భూదానం అనేది ఒక సత్కార్యం. ఇలాంటివే ఇంకా ఏఏ సత్కార్యాలు చేయవచ్చు? ఇలాంటి సత్కార్యాలు చేసిన వారిని అభినందిస్తూ లేఖ రాయండి.
3. దేశ గౌరవం నిలబెట్టటానికి ఏమేమి చేయాలో రాయండి.

## VII. ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

అ. ఈ కింది పదాలు కలిపి రాయండి. సంధి పేరు రాయండి.

1. రాక + ఉంటే = ........................
2. అతి + అంత = ........................
3. సోమన + అద్రి = ........................

ఆ. కింది విగ్రహ వాక్యాలను సమాస పదాలుగా  మార్చి రాయండి. సమాసం పేరు రాయండి.

1. అన్నా తమ్ముడూ

..........................................................................................

2. నాలుగు సంఖ్య గల వేదాలు

..........................................................................................

3. రాముడి యొక్క బాణం

..........................................................................................

ఇ. కింది విభక్తుల పట్టికను చదవండి. అర్థవంతంగా జతపరచండి.

| | | |
|---|---|---|
| అ. డు, ము, వు, లు | (   ) | 1. పంచమీ విభక్తి |
| ఆ. చేత(న్), చే(న్)తొడ(న్), తోన్ | (   ) | 2. ప్రథమావిభక్తి |
| ఇ. వలన(న్), కంటె(న్), పట్టి | (   ) | 3. తృతీయ విభక్తి |